కొండవాలు.. తీరిన వెతలు



నాడు కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గాలు రాళ్లు తేలి శిథిలావస్థలో ఉండేవి. సీసీ రోడ్లు గుంతల మయంగా మారి రాళ్లు తేలడంతో నివాసితులు ఎంతో ఇబ్బంది పడేవారు. ఇక.. వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగుల పరిస్థితి మరీ దయనీయంగా ఉండేది. వర్షం వచ్చినా.. చీకటి పడినా నరకం చూసేవారు. ఏళ్ల తరబడి ఇదే దుస్థితి..

నేడు ఏళ్ల నాటి సమస్యకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో పరిష్కారం లభించింది. కోట్ల రూపాయలు వెచ్చించి మెట్ల మార్గాలను అభివృద్ధి చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేశారు. అంధకారాన్ని తొలగిస్తూ వీధిలైట్లు వేశారు. జగనన్న పాలనలోనే తమకు సంక్షేమంతో పాటు సౌకర్యాలు సమకూరాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు కంచరపాలెం పరిధి కొండవాలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో ప్రజలు ఆనందంగా ఉన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరగని కొండవాలు అభివృద్ధి ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడి నడక మార్గాలు అధ్వానంగా ఉండడంతో స్థానికులకు మౌలిక వసతులు కల్పించడం కష్టతరమైంది. కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాకపోవడంతో దయనీయ పరిస్థితుల్లోనే జీవనం సాగించేవారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో విసిగిపోయారు. ఈ క్రమంలో..


బాపూజీనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం

కొండవాలులో అభివృద్ధి ఇలా..

వార్డులో ప్రాంతాలు	అభివృద్ధి పనులు	నిధులు
రాంజీ ఎస్టేట్	కాలువలు, సీసీ రోడ్లు	రూ.24.52లక్షలు
కప్పరాడ	సీసీ రోడ్లు	రూ.23.68లక్షలు
తిక్కవానిపాలెం	మెట్ల మార్గాలు	రూ.29.42లక్షలు
అరుంధతి నగర్	కాలువలు, సీసీ రోడ్లు	రూ.22.20లక్షలు
అంబేద్కర్ ఎస్టేట్	మెట్ల మార్గాలు	రూ.12.35లక్షలు
బాపూజీ నగర్	సీసీ, కాలువలు, మెట్లు	రూ.31.80లక్షలు
సురేష్‌రామ్ నగర్	సీసీ, కాలువలు	రూ.38.03లక్షలు


అంబేద్కర్ ఎస్టేట్‌లో నిర్మించిన మెట్ల మార్గం

- 47వ వార్డులో రూ.1.82 కోట్లతో పనులు
- మెట్ల మార్గాలు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల అభివృద్ధి
- స్థానికుల హర్షాతిరేకాలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. రాంజీ ఎస్టేట్, కప్పరాడ, సూరిబాబు నగర్, జైప్రకాష్ నగర్, ఇందిరానగర్, శివలింగపురం, అంబేడ్కర్ ఎస్టేట్, అరుంధతినగర్, సురేష్‌రామ్ నగర్ ప్రాంతాల్లో గత రెండేళ్లలోనే సుమారు రూ1.82 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంటిపాము కామేశ్వరి కౌన్సిల్‌లో నిధులు మంజూరు చేయించుకుని, అభివృద్ధికి కృషి చేశారు. వార్డంతా కొండవాలు ప్రాంతం మెట్ల నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, కాల్వల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వార్డులో సమస్యలు పరిష్కారం కావడం, అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతుండడంతో కొండవాలు ప్రాంతాల ప్రజలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


అరుంధతి నగర్‌లో మెట్ల మార్గం

ఎన్నడూ ఇంత అభివృద్ధి చూడలేదు



కొండవాలులో ఎన్నో ఏళ్లగా నివాసం ఉంటున్నాం. గతంలో ఎన్నడూ ఇంత అభివృద్ధి చూడలేదు. మా ప్రాంతంలో మెట్లు, రోడ్లు దారుణంగా ఉండేవి. వర్షం వస్తే మా కష్టాలు ఆ దేవుడికే తెలిసేది. ఇన్నాళ్లకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే..మా వెతలు తీరాయి. అందరికీ కృతజ్ఞతలు

– ఆర్.కనకమహాలక్ష్మి, రాంజీ ఎస్టేట్

నిశ్చింతగా ఉంటున్నాం



గతంలో బిక్కుబిక్కుమంటూ ప్రయాణించే వాళ్లం. రాత్రయితే రావాలంటే ఎంతో కష్టం. వర్షం పడిందంటే దేవుడిదే భారమన్నట్లు ఉండేవాళ్లం. మెట్లు దారుణంగా ఉండటంతో చిన్నపిల్లలు గానీ, పెద్దవారు గానీ బయటికి వెళ్తే ఇంటికి తిరిగి వచ్చేవరకు భయంగానే ఉండేది. ఇప్పుడిక చింత లేదు. నిశ్చింతగా ఉంటున్నాం.

– కె. మేరీ, అరుంధతినగర్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఎస్.రాజ్‌కుమార్

మురళీనగర్: మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం వద్ద అపోలో ఆస్పత్రి సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. క్లబ్ అధ్యక్షురాలు సత్తి లలితారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ హేమంత్ వర్మ, ఆర్థోపెడిషియన్ డాక్టర్ ఎస్.రాజ్‌కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ యామిని పాల్గొని పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో 200 మందికి బీపీ, సుగర్ తదితర పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాధవధార సమాజం కన్వీనర్ ఎస్.రామగోపాల్, ఎస్.నారాయణస్వామి, వెయిట్ లిఫ్టర్స్ అసోసియేస్ జిల్లా అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, మహిళా వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు సీహెచ్.వరలక్ష్మి, కోశాధికారి పి.కమల, పూర్వ అధ్యక్షురాలు కె.మాధవి, ఎం.శేషామణి, డైరెక్టర్స్ ఎస్.పుష్పలత, సుగుణ, కోమలి, పూర్ణిమ, మహాలక్ష్మి, జి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

బీచ్ రోడ్డు: ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన కారా కథలు సామాజిక వాస్తవికత అనే పుస్తకాన్ని ఆకాశవాణి విశాఖపట్నం విభాగాధిపతి పి.వి.రాంగోపాల్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారా కథల వైవిధ్యాన్ని విశిష్టతను వివరించారు. కారా రాసిన సంకల్పం కథ చాలా గొప్పదని కొనియాడారు. ఆచార్య సిమ్మన్న ఈ పుస్తకాన్ని ఆకాశవాణి పూర్వ అనౌన్సర్ డాక్టర్ కానేటి మధుసూదన్‌కి అంకితం ఇచ్చారు.

క్లుప్తంగా

శ్రీ లలితాపీఠంలో సుదర్శన హోమం నేడు

సీతంపేట: బహుళ ద్వాదశి సందర్భంగా బుధవారం ఉదయం 9:30 గంటలకు శ్రీ లలితాపీఠంలో సుదర్శన హోమం జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. మాస శివరాత్రి సందర్భంగా గురువారం కాశీ కాలభైరవులకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమావాస్య సందర్భంగా శుక్రవారం శ్రీ ప్రత్యంగిరా భద్రకాళి హోమం, సాయంత్రం 6 గంటలకు కాశీ కాల భైరవులకు సామూహిక సహస్రనామ కుంకుమార్చన జరుగుతుందని తెలియజేశారు. పాల్గొన దలచిన భక్తులు పీఠం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అంగన్‌వాడీల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మర్రిపాలెం: ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసీడీఎస్ అర్బన్ సీడీపీవో రమణకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 ఆయా పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై ఉండాలని, రోస్టర్ పద్ధతిలో ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు నోటిఫికేషన్ దరఖాస్తు ఫారాన్ని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించి, ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నేరుగా లేదా పోస్టు ద్వారా గానీ మర్రిపాలెంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ఈసీ ఆదేశాలపై హర్షం

సీతంపేట: ఎన్నికల్లో ప్రచారాలకు, ర్యాలీలకు, కరపత్రాల పంపిణీకి బాలలను భాగస్వామ్యం చేయవద్దని అన్ని రాజకీయ పార్టీలకు సూచనలు చేస్తూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల పట్ల ఏపీ రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరం కన్వీనర్ నరవ ప్రకాశరావు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు. బాల కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని గతంలో పలు స్వచ్ఛంద సంస్థలు అనేక సార్లు ఈసీకి విన్నవించినట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ఈసీ ఆదేశించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ. 1.11లక్షల విరాళం


సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు చెక్కు అందజేస్తున్న దాత

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి మంగళవారం నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన పి.ఆనందరావు అనే దాత లక్ష 11వేల 116 రూపాయల విరాళాన్ని ఆలయ సూపరింటెండెంట్ పిళ్లా శ్రీనివాసరావుకు అందజేశారు. దేవస్థానం తరఫున దాతకు స్వామి దర్శనం కల్పించారు. శేషవస్త్రం, ప్రసాదాన్ని సూపరింటెండెంట్ అందజేశారు.

దోమల నియంత్రణకు ఫాగింగ్


సీతంపేటలో ఫాగింగ్ చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సీతంపేట: దోమల నియంత్రణకు జీవీఎంసీ సిబ్బంది 25వ వార్డులో మంగళవారం మెగా ఫాగింగ్ నిర్వహించారు. సీతంపేట, బీటీఆర్ నగర్, హరిజన వీధి, కనకమ్మవీధి, గణేష్‌నగర్, గొల్లవీధి, పాత చేపల బజారు, రాజేంద్రనగర్, శాంతిపురం, మధురానగర్, గురుద్వారా హైవే ప్రాంతాలలో ఫాగింగ్ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల మంజూరు

సీతమ్మధార : అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు మంజూరు చేశారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు అన్నారు. మంగళవారం 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని తమిళ్ కల్యాణ మండపంలో కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ ఏజెంట్లతో పాటు పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు తప్పుడు హామీలు ఇచ్చి ఒక సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదన్నారు. కరోనా కష్టకాలం కూడా పథకాలు అమలు చేశారన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో విశాఖకు ఐటీ కంపెనీలు తీసుకువచ్చారన్నారు. అనంతరం ముఖ్య నేతలు, గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ నాయకులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల ఇన్‌చార్జి జి.వి.రమణ, జేసీఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు వసంతల అప్పారావు, బల్లా శ్రీను, కె.ఎసత్యనారాయణ, కోడూరి సుశీల, తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలు అందిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయండి

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు శ్రీనివాసనగర్ సచివాలయం, 55వ వార్డు ధర్మానగర్ సచివాలయ పరిధిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పని చేయాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులకు, సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు శశికళ, రజిని, పార్టీ మండల అధ్యక్షురాలు రమణి, పార్టీ నాయకులు కర్రి రామరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, అప్పారావు, బి.శ్రీను, శివ గణేష్, రత్నాకర్, డి.శ్రీను, గంగా మహేష్, శ్రీనివాసరెడ్డి, సురేష్, గోపి, రవి, లక్ష్మి, కరుణ, పద్మ, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.


దివ్యాంగునికి నూతన వస్త్రాలు అందిస్తున్న కె.కె.రాజు


ముగిసిన చతుర్వేద పారాయణం

సీతమ్మధార : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేద పండితులు సీతమ్మధార ఏఎస్‌ఆర్ నగర్ కొండపై ఉన్న 108 అడుగుల అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రారంభమైన చతుర్వేద పారాయణం మంగళవారం ముగిసింది. భక్తిశ్రద్ధలతో శుక్ల యజుర్వేద పండితులు దాంపర్తి నరేంద్ర వేద పడింతులతో ఈ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ చతుర్వేదం ద్వారా లోక శాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంభూ శర్మ, బులుసు సంతోష్‌కుమార్, దాకూరి రామకృష్ణ, గిరి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త ఎ.ఎస్.ఎన్.రాజు, అర్చకులు పాల్గొన్నారు.


ఆంజనేయస్వామి ఆలయంలో చతుర్వేద పారాయణం చేస్తున్న టీటీడీ వేద పండితులు

చోరీలపై అప్రమత్తత అవసరం

సీతమ్మధార : చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ క్రైం సీఐ ఆధాం సూచించారు. మంగళవారం ఫోర్తు టౌన్ క్రైం పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. పాత నేరస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సాక్షితో మాట్లాడుతూ గొలుసు దొంగతనాలు జరుగుతున్నాయని, ఒంటరిగా నడిచి వెళ్లినప్పుడు మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గుర్తు తెలియని వ్యక్తులు వస్తే తక్షణమే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటిలో పని మనిషిని పెట్టుకునేటప్పుడు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తీసుకోవాలని సూచించారు. ఊరు వెళ్లినప్పుడు కిటికీలు, తలుపులు వేసుకొని వెళ్లాలన్నారు. బంగారు నగలు మెరుగు పెడతామని మోసం చేస్తుంటారని, అటువంటి వాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు. బైక్‌లను రిమోట్‌లాక్, జీజీఎస్ ట్రాకింగ్ సిస్టం, వీల్ లాక్‌ను ఉపయోగించాలన్నారు. సెలవుల్లో ఊరెళ్లినప్పుడు తమ ఇంటి చిరునామాను ఫోర్తు టౌన్ క్రైం పోలీసులకు తెలియచేయాలని, విలువైన నగలు, వస్తువులు ఇంటిలో ఉంచకుండా లాకర్‌లో భద్రపరుచుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైం ఎస్‌ఐ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


ఫోర్తు టౌన్ క్రైం పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న ఈస్ట్ క్రైం సీఐ ఆధాం

ఆటో డ్రైవర్లకు అవగాహన


ఆశీలమెట్టలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న క్రైం ఎస్‌ఐ రాజు

సీతమ్మధార : నేరాల నియంత్రణకు అందరి సహకారం అవసరమని ద్వారకా క్రైం ఎస్‌ఐ రాజు కోరారు. ద్వారకా పోలీస్‌స్టేషన్ (క్రైం) పరిధి ఆశీలమెట్టలో క్రైం పోలీసులు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఆటో సంఘాల ప్రతినిధులతో, ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. ప్రయాణికులు ఆటోలో ఏమైనా వస్తువులు మర్చిపోతే, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం పలు వాహనాలు తనిఖీ చేశారు.

క్రీడా మైదానం పరిశీలన


ఏయూ క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ విశ్వనాథన్

జగదాంబ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ విశ్వనాథన్ మంగళవారం ఆంధ్రా యూనివర్సిటీ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారన్నారు. ఈ నెల 9 నుంచి 13 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఇందుకు మహిళా క్రీడాకారిణులకు ఆంధ్రా యూనివర్సిటీ ఉమెన్స్ హాస్టల్లో ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఎంహెచ్‌వో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత


ప్లకార్డులతో రవాణా శాఖ అధికారులు

ఆరిలోవ: రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ అధికారులు మంగళవారం జాతీయ రహదారిపై హనుమంతవాక వద్ద వాహనచోదకులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పట్ల ప్లకార్డులు ప్రదర్శించారు. హెల్మెట్లు లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి వాటి ప్రాధాన్యత తెలియజేశారు. ఈ సందర్భంగా రవాణాశాఖాధికారి ఐ.వేణుగోపాలరావు మాట్లాడుతూ రహదారి భద్రత అందరి బాధ్యత అని తెలిపారు. కార్లు నడిపేవారు సీటు బెల్ట్, ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు బుచ్చిరాజు, మన్మోహన్, మాధవి, రాజారావు, శిరీష, దేవి, సుమన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు సినిమా ఉత్సవం

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో స్థానిక పౌర గ్రంథాలయంలో తెలుగు సినిమా ఉత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. తెలుగు తొలి టాకీ సినిమా భక్త ప్రహ్లాద విడుదలై 92 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మూడు రోజుల పాటు ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ ఆచార్య ఎస్.వి.ఎస్.దుర్గాప్రసాదరావు ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా భక్తప్రహ్లాద చిత్ర దర్శకుడు హెచ్.ఎం.రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మానవ విలువలను స్పృశించే సినిమాలను ప్రజలకు చేరువ చేయడానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజలు మంచి సినిమాలను చూసే సంస్కృతిని అలవాటు చేసుకోవాలన్నారు. కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఫిల్మ్ సొసైటీ ప్రతి ఏడాది ఉత్సవాన్ని జరుపుతోందన్నారు. అనంతరం 1955లో విడుదల అయి సంచలనం సృష్టించిన బంగారు పాప చిత్రాన్ని ప్రదర్శించారు. 7వ తేదీ సాయంత్రం జయభేరి చిత్రం, 8న బలగం చిత్రాలను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిన్నారావు, బాబ్జి, హుస్సేన్, చాట్ల బాబూరావు, రెడ్డి ఉషారాణి, అర్చన, కృష్ణారావు, ప్రసాదరావు పాల్గొన్నారు.


హెచ్.ఎం.రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఫిల్మ్ సొసైటీ ప్రతినిధులు

'కొత్త ఓటర్ల జాబితా పక్కాగా పరిశీలించాలి'

బీఎల్‌ఏలకు వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కేకే రాజు దిశా నిర్దేశం


51వ వార్డులో బీఎల్‌ఏలతో మాట్లాడుతున్న కేకే రాజు


50వ వార్డు సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

మర్రిపాలెం: ప్రతీ బూత్ లెవెల్ ఏజెంట్ పక్కాగా ప్రతీ ఇంటికి వెళ్లాలని, కొత్త ఓటరు లిస్టు ప్రకారం ఓటర్లు ఉన్నారా లేదా పరిశీలించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు సూచించారు. జీవీఎంసీ 50, 51 వార్డు కార్యాలయాల్లో కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్‌ఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని దరి చేర్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా నిలబెట్టేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, జేసీఎస్ కన్వీనర్ అమర్‌రెడ్డి, 50, 51 వార్డుల నాయకులు ఎం.లక్ష్మి, సునీత, బగాది విజయ్, ఏవీఎస్ రాజు, టీఎస్ రెడ్డి, నారాయణస్వామి, రఘు, సరస, ప్రసూనారెడ్డి, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, వరలక్ష్మి, ధర్మావతి, నూకరాజు, రత్నం, రాణి, గణేష్, లత, శ్యామ్, పైడిరాజు, ధర్మేంద్ర, పైడిరాజు, చిన్ని, సాధు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమాచార్య కీర్తనలు

ఎంవీపీ కాలనీ: స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో శ్రీఐశ్వర్యలక్ష్మీ సౌభాగ్య లక్ష్మీ, సమేత వల్లభ వేంకటేశ్వర కల్యాణ ఉత్సవ ఆధ్యాత్మిక పీఠం వైభవోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వల్లభ వేంకటేశ్వర ఆధ్యాత్మిక పీఠం, వైదిక విజ్ఞాన విపంచి, విశాఖ సాగరతీర కార్తీక దీపోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో శ్రీశ్రీ మ్యూజిక్ అకాడమీ వారి అన్నమాచార్య కీర్తనలు అందరినీ అలరించాయి.